بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4 సంచిక 11

వార్షిక చందా 500/-రూ॥

బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

14 మార్చి 2019, 06 రజబ్ 1440, హి.ఖ, 14 అమాన్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَاۤ اٰمَنَّا بِمَاۤ اَنۡزَلۡتَ
وَاتَّبَعۡنَا الرَّسُوۡلَ
فَاکۡتُبۡنَا مَعَ الشّٰہِدِیۡنَ○

ఓమా ప్రభువు! నీవు పంపిన దానిని (సందేశమును) మేము విశ్వసించితిమి. మేము ఈ ప్రవక్తను అనుసరించితిమి. కనుక మమ్ములను సాక్షులలో వ్రాసు కొనుము. **(ఆలే ఇమ్రాన్: 54)**

**పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారా తెలుయనదేమనగా మానవుని కొరకు రెండు స్వర్గములు గలవు. అల్లాహ్‌ను ప్రేమించు వ్యక్తి దహించు జీవితంలోనే ఉండగలడా?. ఈ ప్రపంచములోనే ఒక నాయకుని మిత్రుడు కేవలం అతనితో గల అనుబంధం వలన స్వర్గమయమైన జీవితమును అనుభవిస్తున్నప్పుడు అల్లాహ్ మిత్రునికి స్వర్గ ద్వారములు ఎందుకు తెరుచుకోబడవు?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### నిష్టాపరునికి ఈ లోకంలోనే పరలోక జీవితంను చూపించడం జరుగుతుంది:-

దైవజనులకు దేవదూతలు కనిపించడం ఒక గొప్ప వరం. పరలోక జీవితం విశ్వాసంతో ముడిపడి ఉంటుంది. కాని ఒక నిష్టాపరునికి మాత్రం ఈ లోకంలోనే పరలోక జీవితంను చూపించడం జరుగుతుంది. వారికి ఈ లోకంలోనే దైవ దర్శనం, దైవ ప్రాప్తి లభిస్తుంది. పైగా వారితో దేవుడు ముచ్చటించును. కావున ఇలాంటి స్థితి ఎవరికైన చిక్కనిచో వారి మరణం, ఈ లోకం నుండి ప్రయణించడం అన్ని వ్యర్థమే. ఎవరికైన తన జీవితంలో ఒక్కటైన సత్య స్వప్నం రాకున్నచో అతని అంతం భయంకరముగా ఉండునని ఒక దైవ జనుడి పలుకు. పవిత్ర ఖుర్ఆన్ కూడ ఒక విశ్వాసుని సంకేతమును ఈ విధముగా తెల్పుచున్నది. శ్రద్దగా వినుడు!. ఈ సంకేతం కనిపించని వారిలో నిష్టాపరతయే లేదు. కావున ఈ నిబంధన మనలో కలుగాలని, అల్లాహ్ తాలా వైపు నుండి దైవవాణి, సత్యస్వప్నాలు, సంభాషణల పరంపర కొనసాగాలని మనమందరం దుఆ చేస్తుండాలి. ఎందుకనగా ఇదే ఒక విశ్వాసి విశిష్టత. కావున ఈ విశిష్టతలు మనలో ఉండాలి.

ఒక నిష్టాపరునికి మరికొన్ని ఇతర విశిష్టతలు కూడ దక్కుతాయి. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్ మొదటి అధ్యాయము ఫాతిహ్‌లో అల్లాహ్ తాలా ఒక విశ్వాసునికి మార్గదర్శకం చేస్తూ ఈ దుఆను నేర్పించడం జరిగింది. **ఇహ్దిన్నస్సిరాతల్ ముస్తఖీమ్, సిరాతల్లజీన అన్అమ్త అలైహిం ఘైరుల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాలీన్.** (ఫాతిహ్ 6:8) అనగా మమ్ము సత్పథమున నడిపించుము, నీఅనుగ్రహమునకు పాత్రులైన వారి, ప్రకోపమునకు గురి కాని వారి, దుర్మార్గులు కాని వారి మార్గము నందు నడిపించుము. మానవుడు ధీరుడు కావాలని, తన సృష్టికర్త ఆకాంక్షను అర్థంచేసుకోవాలని అల్లాహ్ తాలా ఈ దుఆను నేర్పించెను. ఆ ఆకాంక్ష ఏమనగా, ఈ సమాజీకులు జంతువుల వలే జీవతంను జీవించకూడదు, జీవిత పరమార్థపు తెరలన్ని తొలిగిపోవలెను. దైవ సాన్నిహిత్యం 12 మంది ఇమాంల తరువాత ముగిసిందని షియ్యా వర్గీయుల అభిమతం. అందుకు భిన్నముగా అల్లాహ్‌తాలా ఈ దుఆ ద్వారా అనాధి నుండే నిష్టాపరులు, దైవానుగ్రహం ప్రకారం జీవనం కొనసాగించువారు ప్రవక్తల, పావనుల స్థాయిని అందిపుచ్చుకుంటారు. మానవునికి అనేక శక్తులు ప్రసాదించ బడ్డాయని దీని ద్వారా కూడ అర్థమవుతుంది. అవి పెరిగి పెద్దవి కావలసి, అభివృద్ది చెందవలసియున్నవి. ధైర్యవంతులైన మానవులు ప్రవక్తల సందేశహరుల పరిస్థితులను గూర్చి విన్నచో వారి సమాజం కొరకు నిర్ధేశించబడిన అనుగ్రహాల పట్ల విశ్వాసాన్ని ప్రదర్శించడమే కాకుండా, అంచలంచలుగా వాటి పట్ల అవగాహన, నిదర్శన, సత్యనిరూపణ స్థాయిలపై నమ్మకం కల్గుతుంది.

### విజ్ఞానానికి మూడు స్థాయిలు:-

విజ్ఞానానికి మూడు స్థాయిలుండును. ఒకటి అవగాహన స్థాయి, రెండవది నిదర్శన స్థాయి, సత్యనిరూపణ స్థాయి. ఉదా॥ ఒకచోట నుండి పొగ వెలువడుచున్నచో దానిని చూసి మంట మండుచున్నదని భావించుట అవగాహన స్థాయి అనబడును, కాని స్వయముగా తన కన్నులతో ఆ మంటను వీక్షించడం నిదర్శన స్థాయి అనబడుతుంది, వీటిని మించిన స్థాయి సత్యనిరూపణ స్థాయి. అనగా ఆ మంటలో చేయిపెట్టి దాని వేడిని, తీవ్రతను పరిశీలించి ఇది మంటయే అని నిర్ధారణకు రావడం సత్యనిరూపణ స్థాయి అనబడుతుంది. ఈ మూడు స్థాయిలలో నుండి ఏ ఒక్కస్థాయి పొందని వ్యక్తి ఎంతటి దురదృష్టవంతుడు. దైవానుగ్రహమును పొందని వ్యక్తి జీవితం అంధ విశ్వాసుల నడవడికతో కూడిన జీవితమని ఈ సూక్తిని అనుసరించి తెలుపవచ్చును. అల్లాహ్‌తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **వల్లజీన జహదూ ఫినా ల నహది యన్నహుం సుబులనా** (అన్‌కబూత్ :70) మా మర్గము కొరకు ప్రయత్నించువారికి మా మార్గమును వారిపై తెరుచుదుము. ఇది దేవుని వాగ్దానం, మరోవైపు దుఆ కూడ గలదు. **ఇహ్దిన్నసిరాతల్ ముస్తఖీమ్** (ఫాతిహా:6) కావున మానవుడు ఈ విషయాలను దృష్టియందుంచుకొని నమాజ్‌లలో ఈ దుఆను ఆత్మవిశ్వాసంతో చేయవలెను. ఆపై ప్రగతిఫథంలో నడుచువారి మరియు దివ్యదృష్టి గలవారిలో తాను కూడ చేర్చబడుననే ఆశాజనకంను వ్యక్తపర్చవలెను. అంతేగాని పొరపాటున కూడ ఈ లోకం నుండే అంధుడిగా, అజ్ఞానుడిగా తీసుకవెళ్ళకుండా చూసుకోవాలి. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. మన్ కానా ఫి హాజిల్ ఆమా ఫహువ ఫిల్ ఆఖిరతుల్ ఆమా (బనీ ఇస్రాయీల్ :73) ఈ లోకంలో అంధుడిగా ఉన్నవారు పరలోకంలో కూడ అంధుడిగానే ఉంటారు. దీని భావమేమనగా, ఆ పరలోకంను దర్శించుకొనుటకు ఈ లోకం నుండే దృష్టిని తీసుకవెళ్ళాలి. పరలోకంలో అనుభూతి పొందుటకు ఈ లోకం నుండే జ్ఞానేంద్రియాలను చక్కదిద్దుకోవలసి యుండును. కావున అల్లాహ్ తాలా వాగ్దానం చేసి దానిని నెరవేర్చడని ఎవరైన భావించగలరా!.

### అంధుడెవరు?:-

అంధుడనగా ఆధ్యాత్మిక పరిజ్ఞానంను, ఆధ్యాత్మిక అనుభూతిని పొందనివాడు. ఒక వ్యక్తి గృడ్డిగా అనుసరించడం వలన అనగా ఒక ముసల్మాను కుటుంబములో జన్మించడం వలన అతడు కూడ ముసల్మానుడు అనబడును. మరోవైపు ఒక వ్యక్తి క్రైస్తవ కుటుంబములో జన్మించినచో క్రైస్తవుడు అనబడును. ఈ కారణం చేతనే ఇలాంటి వ్యక్తులలో దేవుడు, ప్రవక్తలు, పవిత్ర ఖుర్ఆన్

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

పట్ల గౌరవ మర్యాధలు ఉండవు. ధర్మము పట్ల అతనికి గల అభిమానం కూడ అభ్యంతకరముగా ఉండును. దేవున్ని, అతని ప్రవక్తలను నిందించువారితో అతనికి సంబంధాలుంటాయి. అందుకు కారణం కేవలం అతనికి ఆధ్యాత్మిక దృష్టి లేకపోవడం. అతనిలో ధార్మిక ప్రేమ ఉండదు. లేనిచో ఒక అభిమాని తన అభినయుడికి భిన్నముగా దేనినైన ఇష్టపడునా?. మొత్తానికి అల్లాహ్ తాలా మీరు తీసుకొనుటకు సిద్ధముగా నున్నచో నేను అనుగ్రహించుటకు సిద్ధముగా ఉన్నానని తెల్పుచున్నాడు. కావున ఈ దుఆను చేయడమే ఆ మార్గదర్శకంను పొందడమని అర్థం.

ఈ దుఆ తరువాత బఖ్రహ్ అధ్యాయము ప్రారంభములో **హుదన్ లిల్ ముత్తఖీన్** (బఖ్రహ్: 3) అని తెలుపడం జరిగింది. ఒక విధముగా చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహించుటకు సిద్ధముగా ఉన్నాడని తెలుస్తుంది. అనగా ఈ గ్రంథం నిష్టాపరున్ని పరిపూర్ణ స్థాయికి చేర్చునని వాగ్దానం చేస్తున్నది. ఈ కోణంలో చూసినచో ఈ గ్రంథం జాగరీకులకు, హితోపదేశమును ఆలకించువారికి ప్రయోజనం చేకూర్చును. సాధు స్వభావం కల్గి కేవలం సత్యమును వినగోరువారే ఈ స్థాయి నిష్టాపరులు. ఉదా॥ ఒకరు ముసల్మానుడైనచో అతడు నిష్టాపరుడు కూడ కాగలడు. ఎప్పుడైన ఇతర ధర్మాల వారికి మంచి రోజులు వచ్చినవి భావించినచో దాని అర్థం వారిలో ధర్మనిష్టాపరత ప్రారంభమైనది, ఈర్ష్య ద్వేషం, కోపతాపాలు, వైరుద్యాలు అంతమయ్యాయి. ఈ అడ్డంకులన్ని తొలిగిపోయినవి. అవి తొలిగిపోవడం వలన అంధాకారపు గృహ కిటికీలు, ద్వారములు తెరుచుకున్నాయి. కిరణాలు గృహంలోకి ప్రవేశించాయి.

ఇది నిష్టాపరులకు సన్మార్గమును చూపు గ్రంథమని ఖుర్ఆన్‌ను గూర్చి తెలపబడినది. అనగా **హుదన్ లిల్ ముత్తఖీన్** బాహాటం కొరకు ఉచ్చరించబడు ఇష్తిఆల్ భాగానికి చెందిన ఇత్తికా (ధర్మనిష్టాపరత) అనే భావంలో మనం ఎంతగా నిష్టాపరతను ఆశిస్తుంటామో అంతే బాహట రహితంగా ఉండాలని ఒక సూచిక గలదు. అట్టి నిష్టాపరతను రక్షించుటకు ఈ గ్రంథములో మార్గదర్శకం గలదు. ఒక విధముగా చెప్పదలచినచో నిష్టాపరుడు ఒక సత్కార్యం చేయదలచినచో కష్టాలను అధిగమించవలసి యుండును.

నిష్టాపరుడు ఎల్లప్పుడు షైతాన్‌తో పోరాడవలసి ఉంటుంది. కాని అతడు పవిత్రుడిగా మారిన క్షణం నుండి ఆ పోరాటాలన్ని అంతమగును. ఉదా॥ కపటమునే చూడండి. అతడు మేల్కొనడంతోనే దానితో పోరాడవలసి ఉండును. నిష్టాపరుడు ఎల్లప్పుడు పోరాటం చేయునట్టి మైదానంలో ఉండునట్టివాడు. దైవానుగ్రహపు హస్తము అతనికి వెన్నంటినచో అతడు విజయమును సాధించును. ఒక చీమను పోలిన నడకగల కపటమునకు కొన్ని సంధర్భాలలో మానవుడు తనకు తెలియకుండానే తన మనస్సులో స్థానమును కల్పించును. ఉదా॥ ఒకరి కత్తి ఎక్కడో పడిపోయింది. దానిని గూర్చి ప్రశ్నించునప్పుడు కూడ ఒక నిష్టాపరునికి షైతాన్‌తో పోరాడవలసి వస్తుంది. ఎందుకనగా ఇలా ప్రశ్నించినచో నీ గౌరవంనకు అవమానం కలుగునని నేర్పుచూ, అది ఈ విధముగా ప్రశ్నించమని ప్రోత్సహిస్తుంది. అనగా ఎదుటివారికి ఆగ్రహం కల్గునట్లుగా. ఫలితముగా పరస్పరం తగాదలు కూడ జరుగుతుంటాయి. ఆ సమయంలో ఒక నిష్టాపరుడు తన మనస్సులో కల్గు దురుద్దేశంతో పోరాడవలసి ఉంటుంది. ఒకవేళ ఆ వ్యక్తిలో అల్లాహ్‌కృప వలన నిజాయితి ఉన్నచో అతనికి ఆ సందర్భములో ఆగ్రహం కలుగదు. ఎందుకనగా నిజాయితిని ఎంత జాగ్రతగా దాచుకుంటామో అంతే శ్రేయస్సు కలుగును. ఉదా॥ ఒక వజ్రాల వ్యాపారి ఒక మార్గం గుండా ప్రయాణిస్తున్నప్పుడు అతనికి కొందరు దొంగలు ఎదురుపడి అతనిని గూర్చి ఈ దొంగలు చర్చించుకున్నప్పుడు వారిలో కొందరు ఇతడు ధనవంతుడని మరి కొందరు బీదవాడని వాదించు కొనుచున్నచో ఆ సమయంలో ఆ వ్యాపారి బీదవాడని వాదించువారినే ఇష్టపడును కదా!.

### కర్మలలో గోప్యత ఎంతో ఉత్తమం:-

అదే విధముగా చూసినచో ఈ ప్రపంచమేమిటి? ఒక సమస్యాత్మక గృహం వంటిది. ప్రతీ పనిలో గోప్యతను పాటించడం, గొప్పలకు పోకుండ ఉండడం ఎంతో శ్రేయస్సుకరం. దేవుని ప్రీతి కొరకు సత్కార్యములు చేయువారు తమ కార్యములు ఎవరికి తెలియకుండా జాగ్రత పడతారు. వీరే నిష్టాపరులు.

నేను **తజ్‌కిరతుల్ అవ్‌లియాలో** చదివినాను. ఒక సమూహంలో ఒక వృద్ధుడు తనకు కొంత ధనం కావలెనని విన్నవించుకొనెను. ఎవరైన ఒకరు తనకు సహాయం చేయండని అర్థించెను. ఒక వ్యక్తి ఆ వృద్ధుడిని పావనుడని భావించి ఒకవెయ్యి రూపాయల సహాయం నందించెను. ఆ వృద్ధుడు ఆ ధనమును తీసుకొని అతని ధానగుణంను, కరుణా స్వభావంను గూర్చి కీర్తించెను. అందుకు ఆ వ్యక్తి ఈ లోకంలోనే నేను కీర్తించబడినచో పరలోకంలో నాకు ఎలాంటి పుణ్యఫలం లభించక పోవచ్చునని భావించి కొంత సమయం గడిచిన తరువాత మరల తిరిగి వచ్చి ఆ వృద్ధుడితో ఈ ధనము నా తల్లిగారిది. ఆమే ఈ ధనమును ధానముచేయుటకు సముఖత చూపడం లేదని తెల్పి ఆ ధనమును తీసుకొని వెళ్ళిపోయెను. అందుకు అక్కడున్న వారందరు ఇతడు మోసగాడు, వాస్తవానికి అతనికి ధనము నివ్వాలని లేదని అతనిని దూషించిరి. సాయంత్రం వేళ ఆ వృద్ధుడు ఇంటికి చేరుకోగానే, ఈ వ్యక్తి కూడ ఆ వెయ్యి రూపాయలను అతని వద్దకు తీసుకవెళ్ళి, మీరు అందరి ముందు నన్ను పొగిడి నాకు పరలోక పుణ్యఫలం లేకుండా చేశారు, అందుకే నేను ఈ నేపంతో తిరిగి ధనమును తీసుకవెళ్ళాను. కాని ఇప్పుడు ఈ ధనము మీకే చెందుతుంది. కాని మీరు నా పేరును ఎవరి ముందు ప్రస్తావించకూడదని ప్రాధేయపడెను. అందుకు ఆ వృద్ధుడు నిన్న జరిగిన సంఘటన అందరికి తెలిసిపోయింది. కాని ఈ రోజు నీవు చేసిన ఈ ధన సహాయం ఎవరికి తెలియదు, కావున ప్రళయకాలం వరకు నిన్ను శపించిరి కదా! అని రోదించెను.

ఒక నిష్టాపరుడు వ్యామోహపూరిత ఆత్మకు భిన్నముగా యుద్ధం చేస్తూ తన ఆలోచనలను దాచిపెట్టుకొనును, గోప్యపర్చుకొనును. కాని అల్లాహ్ తాలా అతని గోప్యమైన ఆలోచనలను కూడ బహిర్గతం చేస్తూనే ఉంటాడు. ఒక దుష్టుడు ఏదో చెడు కార్యమును తలపెట్టి గోప్యముగా ఉండాలనుకుంటాడు. అదే విధముగా ఒక నిష్టాపరుడు కూడ చాటుగా నమాజ్‌లు సల్పును. ఎవరైన చూస్తున్నారా? లేదా? అని భీతిల్లును. స్వచ్చమైన నిష్టాపరుడు ఒక విధమైన చాటును కోరుకొనును. నిష్టాపరత స్థాయిలు కూడ అనేకముగా ఉన్నవి. మొత్తానికి నిష్టాపరత మొహమాటం కోరును. నిష్టాపరుడు పోరాటంలో ఉండును, పావనుడు పోరాట మైదానపు బయట ఉండును. నేను ముందుగా తెల్పినట్లు ఒక నిష్టాపరుడు మేల్కొన్న సమయం నుండి కపటంతో పోరాడవలసి యుండును.

### కపటము మరియు ఓర్పుల మధ్య వైరము:-

కొన్ని సందర్భాలలో కపటము మరియు ఓర్పుల మధ్య వైరము కొనసాగును. కొన్ని సందర్భాలలో దేవుని గ్రంథమునకు భిన్నముగా మానవునికి ఆవేశం వచ్చును. తిట్లు విన్నచో అతనికి ఆవేశం కట్టలు తెంచుకొని వచ్చును. కాని నిష్టాపరత మాత్రం నీవు ఆవేశానికి దూరంగా ఉండుము అని బోధిస్తుంది. పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా బోధిస్తుంది. **వ ఇజా మర్రూ బిల్లఘ్వి మర్రూ కిరామా** (అల్ ఫుర్ఖాన్: 73) ఈ విధముగానే అతడు అసహనంతో పదే పదే పోరాడవలసి యుంటుంది. అసహనమనగా, అతనికి నిష్టాపరత మార్గములో ఎన్నో ఇబ్బందులు ఎదురవును, ఎంతో కష్టముగా అతడు తన లక్ష్య సాధన వరకు చేరుకుంటాడు. అందుకే అతడు అసహన పడును. ఉదా॥ 50 భారులలోతు వరకు బావి త్రవ్వవలసి యున్నప్పుడు కేవలం రెండు మూడు భారుల వరకు బావిని త్రవ్వి వదిలి వేసినచో దానిని అనుమానించినట్లగును. కావున నిష్టాపరత నిబంధనేమనగా, అల్లాహ్ తాలా ఆదేశములను చివరి వరకు ఆచరించితీరాలి. అసహనంను ప్రదర్శించకూడదు. (తొందరపడకూడదు)

### వ్యవహారిక మార్గంలో శుభప్రదమైన నడవడిక గల రెండు వర్గాలు:-

వ్యవహారిక మార్గంలో శుభప్రదమైన నడవడిక గల రెండు వర్గాలు గలవు. ఒకరు ధార్మిక ఆదేశములను పాటించువారు, వీరు ముఖ్యా దేశాలను పాటిస్తుంటారు. ఉదా॥ ధర్మశాస్త్రము యొక్క ఆదేశాలను ఆచరిస్తుంటారు, మోక్షంను పొందుతుంటారు. రెండవ వర్గం వారు, వీరు అతిసూక్ష్మాదేశాలను అనుసరించుటకు ముందుడగు వేస్తుంటారు. ఏ మాత్రం అలసిపోరు, ముందుకు అడుగులు వేస్తూనే ఉంటారు. చివరికి వారు తమ గమ్యాన్ని చేరుకుంటారు. కాని దురదృష్టవంతులు ఎవరనగా కొందరు ధార్మిక ఆదేశాలను పాటిస్తూ ముందడుగు వేస్తారు కాని తమ గమ్యానికి మాత్రం చేరుకోరు. చివరికి వారు నాస్తికులుగా మారుతారు. ఈ క్రమంలోనే కొందరు మేము నమాజ్‌లు సల్పుతుంటాము, చిల్లాలు కూడచేస్తుంటాము, కాని మాకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదని ఆవేదనను వ్యక్తపర్చుతుంటారు. మన్సూర్ అనే క్రైస్తవుడు తాను క్రైస్తవ ధర్మాన్ని ఎందుకు స్వీకరించాడో తెలుపుతూ నేను చాలా మంది గురువుల వద్దకు వెళ్ళాను, చిల్లాలు చేశాను, కాని ఎలాంటి ప్రయోజనం లభించలేదు. అందుకే క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించానని తెలుపెను.

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి వారు హజ్రత్ అబూ ములైల్ అల్ అజ్అర్ గారిది. వీరి తల్లి పేరు ఉమ్మే అమ్రూ బిన్త్ అష్రఫ్‌కాగా, వీరు అన్సార్‌లోని ఔస్ తెగకు చెందినవారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్దాలలో పాల్గొను భాగ్యమును పొందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 353, అబూ ములైల్ బిన్ అల్ అజ్అర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). మరొక కథనములో వీరి సోదరుడు హజ్రత్ అబూ హబీబ్ బిన్ అజ్అర్ కూడ బదర్ మరియు ఇతర అన్ని యుద్దాలలో పాల్గొనట్లు గలదు.

హజ్రత్ ఉబై బిన్ సాబిత్ (రజి) బదర్ యుద్దములో పాల్గొన్నారా? లేదా? అనే విషయంలో కూడ భిన్నాభిప్రాయములు గలవు. చారిత్రాత్మక పుస్తకాలు అనేకముగా గలవు. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇట్లనిరి. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ మూర్ఖత్వ కాలంలోనే మరమపదించిరి. బదర్ మరియు ఉహద్ యుద్దాలలో వారి కుమారుడు అబూ షేక్ బిన్ ఉబై బిన్ సాబిత్ పాల్గొన్నారు. కాని అల్లామా అబ్నే హష్షామ్ బదర్ యుద్దములో పాల్గొన్నవారి పేర్లలలో హజ్రత్ అబూ షేక్ ఉబై బిన్ సాబిత్ పేరును కూడ పొందుపర్చిరి. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ బ ఇరే మవూన ఘటనలో పరమపదించినట్లు కొన్ని కథనాలు తెల్పుచుండగా, మరి కొన్ని కథనాలలో వారు (రజి) ఉహద్ యుద్దంలో వీరమరణం పొందినట్లు గలదు. మొత్తానికి మరికొన్ని కథనాల ద్వారా ఉహద్ యుద్దంలో వీరమరణం పొందినది వీరు సోదరుడు హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ (రజి) అని కూడ తెలుస్తుంది.

హజ్రత్ అబూ బూర్దా (రజి) ఆమే మీకు కూడ సోదరియే కదా! అలాంటప్పుడు మీరెందుకు ఉండకూడదని జవాబునిచ్చిరి. నన్ను ఇక్కడే ఉ ఒడమని సూచించుటకు బదులు మీరే ఇక్కడ ఉండవచ్చును కదా? అని సమాధానమిచ్చిరి. ఈ విషయం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉమామను తల్లికి సేవ చేయుటకై ఇంటి ఉండమని ఆదేశించిరి, ఆపై హజ్రత్ అబూ బుర్దా (రజి)ను సైనికులతో కలసి యుద్దంలో పాల్గొనమని ఆదేశించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్దం నుండి తిరిగి వచ్చేసరికి హజ్రత్ అబూ ఉమామా (రజి) గారి తల్లి పరమపదించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్ చదువించిరి.

రెండు వారాలకు ముందు హజ్రత్ అద్ది బిన్ అబి జఘ్బా ప్రస్తావనలో ఈ విషయమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. పంపించిన వారిలో హజ్రత్ బస్‌బస మరియు హజ్రత్ అద్ది బిన్ అబి జఘ్బా ఇరువురు గలరు. బదర్ ప్రాంతమునకు సమాచారం సేకరించుటకు వీరు చేరుకోగానే హజ్రత్ బస్‌బస మరియు హజ్రత్ అద్ది ఇరువురు తమ ఒంటెలను ఒక బావికి సమీపంలో ఉన్న మట్టి దిబ్బపై కూర్చోబెట్టి తమ నీటి సంచులను తీసి ఆ బావి వద్దకు చేరుకొని వాటిని నింపుకొని అక్కడే సేద కూడ తీరారు. ఆ సమయంలోనే వారు ఏదో ఒక వర్గము వారు అక్కడికి సమీపంలోనే బస చేసినట్లు కొందరు మహిళలు సంభాషించు చుంచగా విన్నారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీబకర్ ఇట్లనిరి. శత్రువలు నరాటకంగా విసిరిన బర్ఛీల వలన హారిస్ అమరులైనారు. అవి వారి శరీరములో దిగినందున వారు అమరులైనారు.

అల్లాహ్ తాలా ఈ బద్రి అనుచరులు స్థాయిని అంతస్థులను పెంచుగాకా! (ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 ఫిబ్రవరి 2019 ( 08 తబ్‌లీఘ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి వారు హజ్రత్ అబూ ములైల్ అల్ అజ్అర్ గారిది. వీరి తల్లి పేరు ఉమ్మే అమ్రూ బిన్త్ అష్రఫ్‌కాగా, వీరు అన్సార్‌లోని ఔస్ తెగకు చెందినవారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్దాలలో పాల్గొను భాగ్యమును పొందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 353, అబూ ములైల్ బిన్ అల్ అజ్అర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). మరొక కథనములో వీరి సోదరుడు హజ్రత్ అబూ హబీబ్ బిన్ అజ్అర్ కూడ బదర్ మరియు ఇతర అన్ని యుద్దాలలో పాల్గొనట్లు గలదు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 6, పుట 65, అబూ హబీబ్ బిన్ అజ్అర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

రెండవ అనుచరులు హజ్రత్ అనస్ బిన్ మాజ్ అన్సారి (రజి). మరి కొన్ని కథనాలలో వీరి పేరు ఉనైస్ అని కూడ ప్రస్తావించడం జరిగింది. వీరు అన్సార్ చెందిన ఖజ్‌రజ్ తెగలోని బనూ నజ్జార్‌కు కుటుంబానికి చెందినవారు. వీరి తల్లి గారి పేరు ఉమ్మే ఉనాస్ బిన్త్ ఖాలిద్. వీరు బదర్ మరియు ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర అన్ని యుద్దాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. ఉహద్ యుద్దంలో వీరి సోదరుడు హజ్రత్ ఉబై బిన్ మ ఆజ్ కూడ వీరితో పాటు పాల్గొనిరి. వీరి మరణ విషయంలో భేదాభిప్రాయాలు గలవు. ఒక కథనములో వీరు హజ్రత్ ఉస్మాన్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో పరమపదించిరని ఉండగా, మరొక కథనములో హజ్రత్ ఉనైస్ బిన్ మ ఆజ్ మరియు వారి సోదరుడు హజ్రత్ ఉబైబిన్ ముఅజ్ బ ఇరే మవూన ఘటనలో వీరమరణం పొందినట్లు గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 381, ఉనైస్ బిన్ మఅజ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 299, ఉనైస్ బిన్ మఅజ్ బిన్ అనస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

మరొక అనుచరులు హజ్రత్ అబూ షేక్ ఉబై బిన్ సాబిత్ రజియల్లాహ్ అనుహు గారు. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ (రజి)గారు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ అద్ది తెగకు చెందినవారు. వీరిని అబూ షేక్ అని పిలుచుకునేవారు. ఒక కథనము ప్రకారం వీరి కుమారుడి వలన వీరిని ఈ విధముగా పిలుచుకునేవారని తెలుస్తుంది. వీరి తల్లి గారి పేరు సుక్తా బిన్ హారిస. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ గారు హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్(రజి) మరియు హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ (రజి) గారి సోదరులు. వీరు (రజి) బదర్ మరియు ఉహద్ యుద్దాలలో పాల్గొన్నారు. వీరు బ ఇరే మవూన ఘటనలో వీరమరణం పొందిరి.

హజ్రత్ ఉబై బిన్ సాబిత్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారా? లేదా? అనే విషయంలో కూడ భిన్నాభిప్రాయములు గలవు. చారిత్రాత్మక పుస్తకాలు అనేకముగా గలవు. ఇబ్నే ఇస్హాఖ్ ఇట్లనిరి. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ మూర్ఖత్వ కాలంలోనే మరమపదించిరి. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో వారి కుమారుడు అబూ షేక్ బిన్ ఉబై బిన్ సాబిత్ పాల్గొన్నారు. కాని అల్లామా అబ్నే హష్షామ్ బదర్ యుద్ధములో పాల్గొన్నవారి పేర్లలలో హజ్రత్ అబూ షేక్ ఉబై బిన్ సాబిత్ పేరును కూడ పొందుపర్చిరి. హజ్రత్ ఉబై బిన్ సాబిత్ బ ఇరే మవూన ఘటణలో పరమపదించినట్లు కొన్ని కథనాలు తెల్పుచుండగా, మరి కొన్ని కథనాలలో వారు (రజి) ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందినట్లు గలదు. మొత్తానికి మరికొన్ని కథనాల ద్వారా ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందినది వీరు సోదరుడు హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ (రజి) అని కూడ తెలుస్తుంది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 382, అబూ షేఖ్ ఉబై బిన్ సాబిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990).(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 165–166, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2003). (అసాబ సంపుటి 1, పుట 179, ఉబై బిన్ సాబిత్, (రజి) ప్రచురణ దారుల్కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1995). ( సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 340, మన్ హజర బదరన్ ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహారూత్ 2009).

మరొక అనుచరులు హజ్రత్ అబూ బుర్దా బిన్ నియార్ (రజి)ను గూర్చి ప్రస్తావించబడును. వీరి ముద్దు పేరు అబూ బుర్దా. వీరిని అబూ బుర్దా పేరుతోనే పిలుచేవారు. వీరి అసలు పేరు హాని. ఒక కథనములో వీరి పేరు హారిస్ అని మరో కథనములో వీరి పేరు మాలిక్ అని గలదు. వీరు బనూ ఖుజ్ఆ వంశానికి చెందిన బిల్లి కుటుంబానికి చెందినవారు. హజ్రత్ అబూ బర్దా (రజి) హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి)గారి మేనమామ. మరొక కథనములో హజ్రత్ అబూ బర్దా (రజి) హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి)గారి పిన్నాన్న అని గలదు. హజ్రత్ అబూ బుర్దా (రజి) అక్బా సానియాలో పాల్గొన్నారు. అదే విధముగా వీరు బదర్, ఉహద్, ఖందఖ్లతో పాటు ఇతర యుద్ధాలన్నింటిలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. మక్కా విజయం సిద్ధించిన రోజున బనూ హారిస్ పాతాకం వీరి చేతిలోనే గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 344, అబూ బర్గా బిన్ నియ్యార్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990). (అల్ అసాబ సంపుటి 7, పుట 31–32, అబూ బర్దా బిన్ నియార్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1995).( ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 358, హాని బిన్ నియార్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2003). హజ్రత్ అబూ అబస్ మరియు హజ్రత్ అబూ బుర్దా ఇరువురు ఇస్లాంను స్వీకరించిన రోజులలో వీరు ఇరువురు కలసి బనూ హారిస తెగకు చెందిన విగ్రహాలను పగలగొట్టెవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 343, అబూ అబస్ బిన్ జబర్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990). అనగా వారి తెగకు చెందిన విగ్రహాలను వారు పగల గొట్టేవారు. హజ్రత్ అబూ ఉమామా ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం కొరకు బదర్ వైపు ప్రయాణించు సంకల్పంతో బయలుదేరగా హజ్రత్ అబూ ఉమామా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బయలు దేరుటకు సిద్ధమవుచుండగా, వారి మేనమామ హజ్రత్ అబూ బుర్దా బిన్ నియార్ (రజి) నీవు మీ తల్లిగారి సేవ కొరకు ఇంటి వద్దనే యుండమని వారికి సూచించిరి. వారి తల్లి అనారోగ్యముతో ఉన్నందున తల్లికి సేవ చేయుటకు అక్కడే ఉండమని సూచించిరి. అందుకు హజ్రత్ అబూ ఉమామ ఇట్లనిరి. వారిలో కూడ ఇస్లాం వ్యతిరేకులతో యుద్ధం చేయుటకు చాలా ఉత్సాహం ఉండెను. అందుకే వారు హజ్రత్ అబూ బూర్దా (రజి) ఆమే మీకు కూడ సోదరియే కదా! అలాంటప్పుడు మీరెందుకు ఉండకూడదని జవాబునిచ్చిరి. నన్ను ఇక్కడే ఉండమని సూచించుటకు బదులు మీరే ఇక్కడ ఉండవచ్చును కదా? అని సమాధానమిచ్చిరి. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉమామను తల్లికి సేవ చేయుటకై ఇంటి ఉండమని ఆదేశించిరి, ఆపై హజ్రత్ అబూ బుర్దా (రజి)ను సైనికులతో కలసి యుద్ధంలో పాల్గొనమని ఆదేశించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం నుండి తిరిగి వచ్చేసరికి హజ్రత్ అబూ ఉమామా (రజి) గారి తల్లి పరమపదించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్ చదువించిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 15, అబూ ఉమామ బిన్ సఅల్బ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2003).

ఉహద్ యుద్ధం రోజున ముసల్మానుల వద్ద రెండు గుర్రాలుమాత్రమే గలవు. ఒక గుర్రము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది. ఆ గుర్రానికి అస్సఖబ్ అని నామకరణం చేసిరి. రెండవ గుర్రము హజ్రత్ అబూ బుర్దా (రజి) వద్ద గలదు. ఆ గుర్రానికి ములవ్విహ్ అని నామకరణం చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 1, పుట 380, జికర్ ఖైల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్వాబ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990).

హజ్రత్ అబూ బుర్దా బిన్ నియ్యార్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని తెగల వద్దకు వెళ్ళి, వారి కొరకు దుఆ చేసిరి. కాని ఒక తెగవారి వద్దకు వెళ్ళలేక పోయిరి. వారి కొరకు హుజూర్ (స) దుఆ చేయకుండిరి. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ తెగ వారికి చాలా బాధ కలిగినది. ఎందుకు ఇలా జరిగినదని? ఆలోచించసాగిరి. చివరికి వారు కారణంను తెలుసుకొనుటకై తమ మిత్రుల సామాగ్రిని క్షుణ్ణముగా పరిశీలించగా ఒక వ్యక్తి దుప్పటిలో నుండి దొంగిలించబడిన ఒక వజ్రము దొరికింది. వారు ఆ వజ్రహారమును తిరిగి దాని యజమానికి అప్పగించగా హుజూర్ (స) వారి వద్దకు చేరుకొని వారి కొరకు దుఆ చేసిరి. (అల్ ముఅజముల్ కబీర్ లిత్తిబ్రాని, సంపుటి 22, పుట 195, మా అసంద అబూ బుర్దా బిన్ నియార్ (రజి)హదీస్ 511, ప్రచురణ దారుల్ అహయాయిఅత్తరాసుల్ అరబి బెహారూత్ 2002).

హజ్రత్ అబూ బుర్దా (రజి) హజ్రత్ అలి (రజి)తో కలసి అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. వీరి హజ్రత్ ముఆవియా (రజి) ప్రారంభ కాలంలో పరమపదించిరి. వీరు మృతి చెందిన సంవత్సరమును గూర్చి కూడ భిన్నభిప్రాయాలు గలవు. ఒక కథనము ప్రకారం వీరు 41వ హిజ్రిలో మృతి చెందినట్లు ఉండగా మరి కొన్ని కథనాల ప్రకారం 42 లేదా 45వ హిజ్రిలో మృతి చెందినట్లు గలదు. (అల్ అసాబ సంపుటి7, పుట 32, అబూ బుర్దాబిన్ నియార్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1995).

హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈదుల్ అజ్హా రోజున నమాజ్ చదువించిన తరువాత మమ్ము ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. ఎవరైతే మనం నమాజ్ సల్పినట్లు నమాజ్ను సల్పుదురో, మనం చేసినట్లుగా ఖుర్బాన్ చేయుదురో, వారు సరైన విధముగానే ఖుర్బాని చేసిన వారగుదురు. ఎవరైతే నమాజ్ కన్న పూర్వం ఖుర్బాని చేయుదురో అతని మేక కేవలం మాసం కొరకు అని భావించబడును. అనగా ఖుర్బాని కొరకు కాదు. పండుగ నమాజ్కన్న ముందు ఖుర్బాని ఇవ్వడం మాంసం కొరకు మేకను కోసుకోవడంను పోలి ఉండును. ఈ ప్రసంగంను విన్న తరువాత హజ్రత్ అబూ బుర్దా బిన్ నియార్ నిలబడి ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! నేను నమాజ్కు

బయలు దేరుటకు ముందే ఖుర్బాని ఇచ్చాను. ఈ రోజు అన్నపానియాలు సేవించు రోజు అని భావించి నేను తొందరపడి ఇలా చేశాను. స్వయముగా నేను భుజించాను, నా కుటుంబ సభ్యులకు, నా పొరుగు వారికి కూడ తినిపించాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఆ మేక కేవలం మాంసం కొరకే అనబడుతుంది కాని ఖుర్బాని ఇచ్చినట్లు అనబడదు" అని తెల్పిరి. అందుకు హజ్రత్ అబూ బుర్దా (రజి) నా వద్ద ఒక సంవత్సరపు మేక పిల్ల గలదు. కాని అది రెండు మేకలకు సరిపడ పుష్టిగా నున్నది. అనగా అది ఒక సంవత్సరపు మేకయే అయినను, దానిని మంచిగా పెంచడం వలన అది రెండు మేకలకు వచ్చునంత మాంసంను కలిగి పుష్టిగా ఉన్నది. కావున ఒకవేళ నేను దానిని ఖుర్బాని చేసినచో నా నుండి ఆ ఖుర్బాని స్వీకరించబడునా? అని ప్రశ్నించిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించబడుతుంది కాని నీ తరువాత మరేవరికి ఇందుకు అనుమతించబడదు అని సమాధానమిచ్చిరి. ( సహి బుఖారి కితాబుల్ ఈదైన్, కలామ్ అల్ ఇమామ్ వ న్నాస్, ఫిల్ ఖుత్బతుల్ ఈది, హదీస్ 983) నీకు ఇందుకు అనుమతి గలదు కాని మరెవరికి కూడ ఒక సంవత్సరపు మేకను ఖుర్బాని ఇచ్చుటకు అనుమతి లేదు.

మరి కొన్ని హదీస్‌లు కూడ ఈ విషయాన్నే తెల్పుచున్నాయి. అనగా మొదటిది నమాజ్ సల్పిన తరువాత ఖుర్బాని ఇవ్వవలెను. రెండవది ఖుర్బాని ఇచ్చు మేకకు ఒక ప్రామాణికం గలదు. దానిని పూర్తి చేయవలెను. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ తరువాత మరెవరికి అనుమతి లేదని తెలిపినందున ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశంలో ఖుర్బాని ఇచ్చు మేకకు ఎన్ని సంవత్సరములు ఉండాలి? అని ప్రశ్నించడం జరిగింది. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమకు సమీపంలో కూర్చొని ఉన్నటువంటి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ హజ్రత్ మౌలానా నూరొద్దిన్ (రజి)ను వారికి సమాధానం ఇవ్వమని ఆదేశించగా, వారు (రజి) హదీస్‌ల ప్రకారం రెండు సంవత్సరాల వయస్సు గల మేక ఖుర్బానికి ఆమోదయోగ్యమని సమాధానమిచ్చిరి. (మల్ఫూజాత్ సంపుటి10, పుట 100) .

కొన్ని ప్రాంతాలలో దంతాలు బయటికి కనిపించు వాటిని ఖుర్బాని ఇచ్చే ఆచారం గలదు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ దుర్దా (రజి)తో ఈ సంవత్సరము ఆ మేకను ఖుర్బాని ఇచ్చుటకు నీకు అనుమతినిస్తున్నాను కాని రాబోవు సంవత్సరం నుండి మరెవరికి ఇలాంటి అనుమతి లభించదు. రెండు సంవత్సరములు గల మేక పోతు లేదా మేక తప్పక కుండా కావలెను అని తెల్పిరి. కావున జమాఅత్ కూడ ఈ విధానాన్నే అనుసరిస్తున్నది. నేను తెల్పినట్లుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమునే ఫత్వాగా జమాఅత్ పరిగణలోకి తీసుకుంటుంది.

మరల హజ్రత్ అస్అద్ బిన్ యజీద్ ప్రస్తావన గలదు. హజ్రత్ అస్అద్ గారి తండ్రి పేరు యజీద్ బిన్ ఇల్ఫాకి, వీరు అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూ జురైఖ్‌కు చెందినవారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ గారు అస్అద్ బదులు సఅద్ బిన్ యజీద్ పేరును బదర్ అనుచరులుగా పేర్కొనిరి. హజ్రత్ అస్అద్ బిన్ యజీద్ పేరును గూర్చి కూడ అనేక కథనాలు గలవు. కొందరు వీరి పేరును సఅద్ బిన్ జైద్, స ఈద్ బిన్ ఇల్ఫాకా, సఅద్ బిన్ యజీద్ అని పేర్కొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 445, అస్అద్ బిన్ యజీద్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు తమీమ్ బిన్ యఅరి అన్సారి (రజి). హజ్రత్ తమీమ్ గారి తండ్రి పేరు యఅరి. వీరు అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగలోని బనూ జదారత్ బిన్ ఔఫ్ బిన్ హారిస్‌కు చెందిన వారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ తమీమ్ సంతానంలో రిబిఇ అనే కుమారుడు, జమీలా అనే కుమార్తే గలదు. వీరి తల్లి గారు బనూ అమ్రూ తెగకు చెందినవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3,పుట 407, తమీమ్ బిన్‌యఅర్ (రజి) ప్రచురణ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ బిన్ ముస్జిర్. వీరు కూడ అన్సార్‌కు చెందినవారే. వీరు అబూ షద్దాద్ అనే నామముతో కూడ పిలువబడేవారు. హజ్రత్ ఔస్ తండ్రిగారి పేరు సాబిత్. వీరి తల్లి గారి పేరు హజ్రత్ సక్తా బిన్తే హారిస. హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ (రజి) ప్రముఖ అనుచరులైన హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ కు తండ్రి యగుదురు. వీరు అన్సార్ తెగకు చెందినబనూ అమ్రూ బిన్ మాలిక్ బిన్ నజ్జార్‌కు చెందినవారు. వీరు అక్బా సానియాలో పాల్గొని విశ్వసించిరి. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (ప్రముఖ కవులు) మరియు హజ్రత్ ఉబై బిన్ సాబిత్ వీరి సోదరులు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న సమయంలో హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ గృహములోనే బస చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ మరియు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. వీరి మరణంను గూర్చి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముహమ్మద్ బిన్ అమ్మార అన్సారి ఇట్లు తెల్పిరి. వీరు ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందినారు. కొందరు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలను కల్గి ఉన్నారు. కాని భిన్నాభిప్రాయాలు కల్గిన ఉల్లేఖులు బలహీన ఉల్లేఖులు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 382, 41, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి), ఔస్ బిన్ సాబిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మరల ప్రస్తావించబడు అనుచరుని పేరు హజ్రత్ సాబిత్ బిన్ ఖన్సా (రజి). వీరు బనూ ఘనమ్ బిన్ అద్ది బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో పాల్గొను భాగ్యమును వీరు పొందినారు. వీరిని గూర్చి ఇంతే పొందుపర్చబడి యున్నది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 389, సాబిత్ బిన్‌ఖన్సా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్1990).

మరల ప్రస్తావించబడు అనుచరుని పేరు ఔస్ బిన్ సామిత్ (రజి). వీరు కూడ బదర్ అనుచరులే, వీరు కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. హజ్రత్ ఔస్ బిన్‌సామిత్ గారు హజ్రత్ ఉబాద బిన్ సామిత్ (రజి) గారి సోదరులు. హజ్రత్ ఔస్ (రజి) బదర్ మరియు ఉహద్ లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఔస్ బిన్ సామిత్ (రజి) మరియు హజ్రత్ మర్‌సద్ బిన్ ఉబై మర్‌సద్ ఘన్వీల మధ్య సోదరత్వంను ఏర్పర్చిరి. కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఔస్ తన భార్య ఖువైలా బిన్ జిహార్‌తో జిహార్ పలుకెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 413, ఔస్ బిన్ సామిత్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 323, ఔస్ బిన్‌సామిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

అరబ్‌లలో గల ఒక దురాచారానికి గల పేరు జిహార్. ఈ ఆచారములో అరబ్‌లు తమ భార్యను తల్లి అని లేదా చెల్లి అని సంభోదించి, తనపై ఆమెను నిషేదించుకునేవారు. అనగా నీవు నా తల్లివి కావున నీతో సంబంధం కుదురదని తేల్చేసేవారు. ఇస్లాం ఈ దురాచారాన్ని అంతం చేసింది. ఇలా సంభోదించడం వలన విడాకులు కావని తెల్పి చెప్పింది.

కేవలం తల్లివి, చెల్లివి అని పోల్చినచో విడాకులు కావని హెచ్చరించింది. పైగా దీనిని దురాచారముగా నిర్ధారిస్తూ ఇందుకు శిక్షను కూడ విధించింది. హజ్రత్ ఔస్ శిక్షను పొందకుండానే మరల తన భార్యతో వైవాహిక జీవనంను ప్రారంభించెను. అందుకు ఇది తప్పుడు పద్ధతి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హెచ్చరించిరి. 15 కిలోల ధాన్యాన్ని లేదా 60 మందికి భోజనం చేయించమని ఆదేశించిరి. అనగా జిహార్‌కు శిక్ష ఏమిటనగా 15 కిలోల ధాన్యాన్ని పేదవారికి చెల్లించాలి లేదా 60 మంది అనాథలకు భోజనం తినిపించాలి. జిహార్‌ను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా ఆదేశం గలదు. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. అల్లజీన

يُظٰهِرُوْنَ مِنْكُمْ مِّنْ نِّسَآىِٕهِمْ مَّا هُنَّ اُمَّهٰتِهِمْ ؕ اِنْ اُمَّهٰتُهُمْ اِلَّا الّٰٓـِٔىْ وَلَدْنَهُمْ ؕ وَاِنَّهُمْ لَيَقُوْلُوْنَ مُنْكَرًا مِّنَ الْقَوْلِ وَزُوْرًا ؕ وَاِنَّ اللّٰهَ لَعَفُوٌّ غَفُوْرٌ ○ وَالَّذِيْنَ يُظٰهِرُوْنَ مِنْ نِّسَآىِٕهِمْ ثُمَّ يَعُوْدُوْنَ لِمَا قَالُوْا فَتَحْرِيْرُ رَقَبَةٍ مِّنْ قَبْلِ اَنْ يَّتَمَآسَّا ؕ ذٰلِكُمْ تُوْعَظُوْنَ بِهٖ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ○ فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ مِنْ قَبْلِ اَنْ يَّتَمَآسَّا ۚ فَمَنْ لَّمْ يَسْتَطِعْ فَاِطْعَامُ سِتِّيْنَ مِسْكِيْنًا ؕ ذٰلِكَ لِتُؤْمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ؕ وَتِلْكَ حُدُوْدُ اللّٰهِ ؕ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ اَلِيْمٌ ○ (المجادلة:3تا5)

అనగా: మీలో నుండి ఎవరేని తమ భార్యలను తల్లి అని పిలిచినచో ఈ పిలుపుతో వారు వారి తల్లులు కాలేరు. వారికి జన్మనిచ్చిన వారే వారి తల్లులు, వారనునది నిశ్చయముగా అనుచితమైన అబద్ధము. అల్లాహ్ నిశ్చయముగా చాలా మన్నించువాడు, క్షమాగుణ ప్రపూర్ణుడు.

తమ భార్యలను తల్లులని పిలుచువారు, వారనిన దాని వైపు ఉన్ముఖులగురు. అప్పుడు వారు ఇద్దరు ఒకరినొకరు స్పృశించక పూర్వము ఒక బానిసను స్వతంత్రునిగా చేయవలసి వుండును. మీకు ఉపదేశించబడునది ఇదే. మీరు చేయునదంతయు అల్లాహ్ సదా ఎరుగును.

కనుక స్థోమత లేనివాడు వారిద్దరు ఒకరు నొకరు స్పృశించిక పూర్వము నిరంతరము రెండు మాసములు ఉపవాసముండవలసి ఉండును. (దీని) అర్హత కూడ లేని వాడు అరువది మంది బీదవారికి భోజనము చేయించవలసి యుండును. అల్లాహ్ అతని ప్రవక్త వైపు నుండి మీకు నమ్మకము కలుగుట కొరకు ఇటులగును. ఇవి అల్లాహ్ పరిమితులు. అవిశ్వాసుల కొరకు చాలా బాధాకరయైన శిక్ష (విధించబడి) వున్నది.

ఈ సూక్తుల అనువాదంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా చేసిరి. " ఎవరైన తన భార్యను అమ్మా అని పిలిచినచో ఆ పిలుపు వలన ఆమే జన్మనిచ్చిన తల్లి కాజాలదు. వారికి జన్మనిచ్చినవారే వారి తల్లులు. కావున వారి ఈ పిలుపు అసంబద్ధమైనది, అబద్ధమైనది. అల్లాహ్ క్షమించువాడు, క్షమాప్రపూర్ణుడు. ఎవరైతే అమ్మా అని పిలిచినారో వారు తిరిగి వైవాహిక జీవనం ప్రారంభించుటకు ముందు ఒక బానిసకు స్వతంత్రమును కల్పించవలెను. ఇదే మన జ్ఞానప్రపూర్ణుడైన దేవుని ఉపదేశం. ఒకవేళ వారు స్వతంత్రమును కల్పించే స్థోమతను కల్గిలేనిచో తన భార్యను స్పృశించుటకు పూర్వము రెండు మాసములు క్రమం తప్పకుండా ఉపవాసములు కొనసాగించవలెను. లేనిచో 60 మందికి భోజనం తినిపించవలెను." (ఆర్య ధర్మ్, రూహాని ఖజాయిన్ సంపుటి 10. పుట 59).

వారి భార్య హజ్రత్ ఖువైలా బిన్త్ మాలిక్ బిన్ సఅలబ ఇలా ఉల్లేఖించిరి. నా భర్త ఔస్ బిన్ సామిత్ జిహార్ పలుకెను. అందుకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఫిర్యాదు చేయుటకు వెళ్ళితిని. నా భర్తను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అతడు నీ పిన్నాన్న కుమారుడు కదా! నిష్టాపరతతో ఉండమని నచ్చజెప్పసాగిరి. అయినా కూడ నేను పట్టు వీడకుండా (విడిపోవుటకు) ప్రయత్నించుచుండిని. మరల హుజూర్ (స) నీవు అతనికి ఎలా తల్లివి అవుతావు?. అతడు నీ పిన్నాన్న కుమారుడు, నీవు అతని భార్యవు అని మరల సర్ధిచెప్పసాగిరి. అయినా కూడ నేను నా పట్టుదలపైనే ఉన్నాను. ఇంతలోనే ఈ పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తి అవతరించినది.

قَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّتِىْ تُجَادِلُكَ فِىْ زَوْجِهَا అనగా, తన భర్త విషయంలో నీతో వాదించు మహిళ వాదనను అల్లాహ్ ఆలకించాడు. (ముజాదిలా:2)

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఒక బానిసకు స్వతంత్రమును కల్పించమని నీ భర్తకు చెప్పుము. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశించిన విధముగా ఈ సూక్తిలో తెల్పబడినట్లుగా నీ భర్త శిక్షించబడును. ఆ తరువాత పైన తెల్పిన విధముగా విడమర్చి తెల్పిరి. అందుకు ఆ మహిళ అతనికి అంతటి సామర్థ్యం లేదని సమాధానమిచ్చెను. ఎలా చేయును? అతడు ఒక పేదవాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అయినచో రెండు మాసములు వరుసగా ఉపవాసము ఉండమని తెల్పుమని ఆదేశించిరి. అతని భార్య ఈ విధముగా విన్నవించు కొనెను. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం, అతనికి వయస్సు పైబడినందున అతడు వరుసగా రెండు మాసములు ఉపవాసము ఉండలేడు. అతనిలో ఇంతటి గట్టిదనం లేదు. అందుకు మరల హుజూర్ (స) అలా అయినచో 60 మంది నిరుపేదలకు భోజనం తినిపించమని తెల్పుమని ఆదేశించిరి. అప్పుడు మరల నేను ఈ విధముగా విన్నవించుకొంటిని. ఓ రసూలుల్లాహ్! అతని వద్ద అంత ధనము కూడ లేదు కదా!, అతడు అలా వడ్డించుటకు అతని వద్ద ఎలాంటి ధనము లేదు. ఖువైలా మరల ఇట్లనిరి. నేను అక్కడ కూర్చొని ఉండగానే ఖర్జూలతో నిండియున్న ఒక బస్తా హుజూర్ (స) వద్దకు తీసుకరావడం జరిగింది. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఎవరో బహుమానంగా పంపినారు. అప్పుడు నేను నేను ఖర్జూలతో కూడిన బస్తాలతో అతనికి సహాయం చేయవచ్చునా? అని విన్నవించుకొంటిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది. దీనిని కూడ తీసుకొని వెళ్ళుము. ఈ బస్తాను తీసుకవెళ్ళి అతనిని 60 మంది నిరుపేదలకు పంచిపెట్టమని తెలుపుము. ఆ తరువాత నీవు నీ పిన్నాన్న కుమారుడి వద్దకు వెళ్ళుము అని ఆదేశించిరి. (సునన్ అబూదావూద్, కితాబు త్తలాక్, బాబ్ ఫి జిహ్హార్, హదీస్ 2214). అనగా నీవు నీ భర్త వద్దకు వెళ్ళుము. అతడు పిలిచినంత మాత్రమున నీవు అతనికి తల్లివి కాజాలవు. ఈ అనుచరుల జీవిత చరిత్ర ప్రస్తావించినచో కొన్ని సమస్యలకు కూడ పరిష్కారం లభిస్తుంది.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ముసల్మానులలో ఎవరైన జిహ్హార్ పలికినచో అనగా భార్యను అమ్మా అని పిలిచినచో అది కేవలం హజ్రత్ ఔస్ బిన్ సామిత్ (రజి) ఒక్కరే. వీరు తమ పిన్నాన్న కుమార్తెను వివాహమాడిరి. వారినే అమ్మా అని పిలిచిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 323, ఔస్ బిన్ సామిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

మొత్తానికి అల్లాహ్ తాలా ఈ విధమైన పరిమితులను నియమించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో కూడ ఈ విషయంపై చర్చ జరిగెను. అందుకు హుజూర్ (స) పై శిక్షను గూర్చి తెల్పిరి. ఖలీఫతుల్ స్సాని కాలంలో కూడ ఈ విషయంపై చర్చ జరిగెను. వారు(రజి) కూడ ఈ శిక్షను గూర్చి వివరించిరి. ఆ ఎవరైన చాలా నిరుపేదలైనచో, ఆర్థిక పరంగా బలహీనంగా ఉన్నచో వారు ఇస్తొఫ్ఫార్ పఠించగలరు, అతనికి ఎంతటి సామర్థ్య ం గలదో ఆ మేరకు శిక్షను అనుభవించవలెను. మొత్తానికి అల్లాహ్ తాలా భార్యను తల్లి అని, చెల్లి అని పిలువకూడదని పరిమితులు నియమించెను. కొందరు చిన్న చిన్న విషయాలకే జగడమాడుతుంటారు. నీతో కాపురం చేయను, లేదా ఫలాన ఫలాన అని అంటూ ఉంటారు. నీవు నాకు ఫలాన ఫలానతో సమానం అని దూషిస్తుంటారు. ఇవన్ని ప్రమాణాలు అనబడును. వీటికి పరిమిత

శిక్షలు గలవు. ఒకవేళ ఎవరైన ఈ విధముగా దూషించినచో వారికి ఈ శిక్ష విధించబడును. అనగా ఒక బానిసకు స్వతంత్రమును కల్పించుము , లేదా రెండు మాసాలు వరసగా ఉపవాసములు ఉండవలెను, లేదా 60 మంది నిరుపేదలకు భోజనం తినిపించవలెను.

హజ్రత్ ఔస్ బిన్ సామిత్ (రజి) కూడ ఒక కవి. హజ్రత్ ఔస్ బిన్ సామిత్ మరియు హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ ఇరువురు బైతుల్ ముఖద్దస్‌లో నివాసం ఉండిరి. హజ్రత్ ఔస్ ఫలస్తీన్‌లోని రమ్లా ప్రాంతంలో 34వ హిజ్రిలో 72 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 323, ఔస్ బిన్ సామిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

మరల ప్రస్తావించబడు అనుచరుని నామము హజ్రత్ అర్కమ్ బిన్ అబి అర్కమ్. అబూ అబ్దుల్లాహ్ వారి భిరుదు. హజ్రత్ అర్కమ్ గారి తల్లి పేరు ఉమైమ బిన్త్ హారిస్, కొన్నికథనాలలో వీరి తల్లి గారి పేరు తుమాజిర్ బిన్త్ హుజైమ్ అని మరికొన్ని కథనాలలో సఫియా బిన్త్ హారిస్ అని ప్రస్తావించ బడింది.

హజ్రత్ అర్కమ్ బనూ మఖ్జూమ్ తెగకు చెందినవారు. వీరు ఇస్లాంను స్వీకరించిన ఆరంభీకులలో ఒకరు. కొందరి దృష్టిలో వీరు ఇస్లాం స్వీకరించు సమయానికి 11 మంది ఇస్లాంను స్వీకరించి యున్నారు. మరి కొందరు 7వ వ్యక్తిగా ఇస్లాంను స్వీకరించారని పొందుపర్చారు. హజ్రత్ ఉర్వా బిన్ జుబైర్ (రజి) హజ్రత్ అర్కమ్, హజ్రత్ అబూ ఉబైదాహ్ బిన్ జర్రాహ్, హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ కలసి ఒకేసారి ఇస్లాంను స్వీకరించినారు అని ఉల్లేఖించిరి. హజ్రత్ అర్కమ్ గృహము మక్కాకు దూరంగా సఫా పర్వతము వద్ద గలదు. ఈ గృహము చరిత్రలో దారే అర్కమ్ నామముతో ప్రసిద్ధి చెందినది. దారే అర్కమ్ వారి స్వగృహము. ఆ గృహములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాంను స్వీకరించిన వారు ప్రార్థనలు సలుపేవారు. ఆ గృహములోనే హజ్రత్ ఉమర్ (రజి) ఇస్లాంను స్వీకరించినారు. హజ్రత్ ఉమర్ (రజి) ఇస్లాం స్వీకరించడంతో ముసల్మానుల సంఖ్య 40కి చేరినది. అప్పుడు వారు ఆ గృహము నుండి బయటికి వచ్చి ప్రార్థనలు చేయసాగిరి. ఆ గృహము హజ్రత్ అర్కమ్ ఆధినంలో ఉండేది. ఆ తరువాత వారి (రజి) మనుమలు ఆ గృహాన్ని అబూ జాఫర్ మన్సూర్‌కు అమ్మివేసారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 187, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అల్ అసాబ ఫిత్తమీజ్ సంపుటి 1, పుట 197, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).(ముస్తద్రికుల్ అలా సహీయైన్, సంపుటి 3, పుట 574, హదీస్ 6127, కితాబ్ మఅరుఫత్‌స్సహాబ జికర్ అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).


ఈ విషయమును గూర్చి సీతర్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు ఈ విధముగా లిఖించిరి. ఇస్లాం మొదటి ప్రచార కేంద్రం అనగా దారే అర్కమ్‌ను గూర్చి వారు ఇలా వ్రాసారు.

“ మక్కాలో ఒక ప్రచార కేంద్రాన్ని ప్రారంభించాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకునొక ఆలోచన కలిగినది. ఫలితముగా ముసల్మానులు ఎలాంటి ఆటంకములు లేకుండా ఏకమై నమాజ్‌లు సలుపుటకు వీలు ఏర్పడును. ఆపై శాంతి సామరస్యాలతో నిశబ్ధంగా క్రమం తప్పకుండా ఇస్లాంను గూర్చి ప్రచారం చేయవచ్చును. ఇందు కొరకు ఒక కేంద్రస్థాయిని కలుగునట్టి ఒక గృహము కావలసి యుండెను. ఈ క్రమంలోనే హుజూర్ (స) సఫా పర్వతమునకు సమీపంలో ఉన్నటువంటి ఒక నూతన ముస్లిం వ్యక్తి అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ గృహమును ఇందుకు అంగీకరించిరి. ఆ తరువాత నుండి ముసల్మానులందరు ఇక్కడే ఏకమయ్యేవారు, ఇక్కడే నమాజ్‌లు సల్పేవారు. సత్యాన్వేషకులు కూడ ఇక్కడికే వచ్చేవారు. అనగా ధార్మిక అన్వేషణ గలవారు, ఇస్లాంను సందేశంను గూర్చి తెలుసుకోవాలనుకునేవారు, అర్థం చేసుకోవాలని భావించేవారు, లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం నుండి శుభములు పొందాలని కోరుకునేవారు ఇక్కడికే వచ్చేవారు. అక్కడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేసేవారు. అందుకోసమే చరిత్రలో ఈ గృహానికి ఒక ప్రత్యేక స్థానము ఏర్పడింది. పైగా దారుల్ ఇస్లాం పేరుతో ప్రాచుర్యం పొందినది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమారు 3 సంవత్సరాల వరకు దారే అర్కమ్‌లో కార్యక్రమాలు నిర్వహించిరి. అనగా ప్రవక్తృత్వం తరువాత నాలుగవ సంవత్సరం నుండి ఆ గృహాన్ని కేంద్రముగా చేసుకొనిరి. 6వ సంవత్సరము చివరి వరకు అక్కడే కార్యకలాపాలను నిర్వహించిరి. తమ కార్యక్రమాలను నిర్వహించేవారు. చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు. దరే అర్కమ్‌లో అందరి కన్న చివరిలో హజ్రత్ ఉమర్ (రజి) ఇస్లాంను స్వీకరించిరి. వారు ఇస్లాంను స్వీకరించడం వలన ముసల్మానులకు చాలా ధైర్యం చేకూరింది. అప్పుడు వారు దారే అర్కమ్‌నుండి బయటికి వచ్చి ఇస్లాం ప్రచారం ప్రారంభించిరి. ” (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 129, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

వీరు మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మరియు హజ్రత్ అబూ తల్హా జైద్ బిన్ సహెల్ మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3,.. పుట 185, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హజ్రత్ అర్కమ్ బదర్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పోరాడిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ సంపద నుండి వారికి ఒక ఖడ్గమును బహుకరించిరి. హజ్రత్ అర్కమ్ బదర్, ఉహద్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మదీనాలో ఒక గృహాన్ని కూడ బహుకరించారు. ఒక సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి)ని సద్కా మరియు జకాత్‌లను సమకూర్చుడం కొరకు పంపినారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 198, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).(అల్ అసాబత్ సంపుటి 1, పుట 187, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).





హజ్రత్ అర్కమ్ హల్ఫుల్ ఫుజూల్‌లో కూడ సభ్యుడిగా ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. (అల్ ఇస్తియాబ్ సంపుటి 1, పుట 131, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992). అనగా పేదవారికి సహకరించడం కొరకు ఇస్లాం కంటే పూర్వము మక్కాకు చెందిన సంపన్న వర్గీయులు ఒక కమిటిని ఏర్పాటు చేసిరి. వారిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సభ్యులుగా ఉండిరి. హజ్రత్ అర్కమ్ కుమారుడు ఉస్మాన్ బిన్ అర్కమ్ ఇలా ఉల్లేఖించిరి. మా తండ్రి హిజ్రి 53వ సంవత్సరమున 83 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. మరికొందరు ఉల్లేఖులు హిజ్రి 55వ సంవత్సరములో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మొత్తానికి వారు 80 లేదా 80కి పైబడిన వయస్సును పొందిరి. హజ్రత్ అర్కమ్ (రజి) తన జనాజను తన తోటి అనుచరుడైన హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ (రజి) చదువించాలని వీలునామ వ్రాసిరి. వీరు మృతి చెందినప్పుడు హజ్రత్ సఅద్ (రజి) అఖీఖ్ అనే ప్రాంతంలో ఉండే వారు. మదీనా నుండి చాలా దూరంలో ఉండేవారు. ఆ సమయంలో హజ్రత్ మర్వాన్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుడు ఒక సుదూర ప్రాంతములో ఉన్నటు వంటి మరొక అనుచరుని కోసం సమాధి కాకుండా ఎదురు చూడడం ఎలా సాధ్యమవుతుంది అని అభ్యంతరం తెల్పిరి. ఆ సమయంలో వారు అక్కడ లేకుండిరి, వారు వచ్చే వరకు భౌతికకాయాన్ని అలాగే ప్రక్కన పెట్టడం సబబు కాదని తెల్పి స్వయముగా నమాజ్ జనాజ చదువించుటకు ముందుకు వచ్చిరి. కాని ఉబైదుల్లాహ్ బిన్ అర్కమ్ వారి ప్రయత్నంను అడ్డుకొనిరి. హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ (రజి) వచ్చిన తరువాతయే వారి జనాజ నమాజ్ చదువించిరి. ఆ తరువాత జన్నతుల్ బఖీలో సమాధి చేసిరి. (ఉసదుల్ ఘూబా సంపుటి 1, పుట 188, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

వీరిని గూర్చి మరొక కథనము కూడ గలదు. ఒకసారి హజ్రత్ అర్కమ్ బైతుల్ ముఖ్దస్‌కు బయలు దేరుటకు సిద్ధమైనారు. అనుమతి కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని నీవు బైతుల్ ముఖ్దస్‌కు ఏదేని పని మీద వెళ్ళుచున్నావా? లేక వ్యాపార నిమిత్తం వెళ్ళుచున్నావా? అని అడిగి తెలుసుకొనిరి. అందుకు హజ్రత్ అర్కమ్ (రజి) ఈ విధముగా సమాధానమిచ్చిరి. ఓ రసూలుల్లాహ్! మా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాకా! నేను పని మీద గాని వ్యాపారం కొరకు గాని వెళ్ళడం లేదు. కేవలం బైతుల్ ముఖ్దస్‌లో నమాజ్ సల్పుటకు వెళ్ళుచున్నాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఈ మస్జిద్‌లో అనగా మదీనాలోని మస్జిద్‌లో సల్పునట్టి ఒక్క నమాజ్ ఇతర మస్జిద్‌లలో సల్పు వెయ్యి నమాజ్‌ల కన్న గొప్పది అని సమాధానమిచ్చిరి. ఖాన కాఅబ కాకుండ ఇతర మస్జిద్‌లలో అని అర్థం. ఈ సమాధానం విన్న తరువాత హజ్రత్ అర్కమ్ తన ప్రయాణంను విరమించుకొనిరి.

(ఉసదుల్ ఘూబా సంపుటి 1, పుట 187, అర్కమ్ బిన్ అబిల్ అర్కమ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

మరల ప్రస్తావించబడు అనుచరుని పేరు హజ్రత్ బస్‌బస్‌బిన్ అమ్రూ (రజి). మరొక కథనములో వారి పేరు బస్‌బస్ బిన్ బిషర్ అని కూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ బస్‌బస్ జుహిని అన్సారి గారు బనూ సఅదత్ బిన్ కఅబ్‌బిన్ ఖజ్‌రజ్‌కు చెందినవారు. ఉర్వా బిన్ జుబైర్ కథనము ప్రకారం బనూ తరీఫ్‌బిన్ ఖజ్‌రజ్‌కు చెందినవారు. వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు, వీరు అన్సార్ అనుచరులలో లెక్కించబడుదురు. (ఉసదుల్ ఘూబా సంపుటి 1, పుట373, బస్‌బస్ అల్ జుహ్ని (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) వీరు బుసైస, బుసైస్, బస్‌బస పేర్లతో కూడ పిలువబడే వారు. (ఉసదుల్ ఘూబా సంపుటి 1, పుట379, బస్‌బా బిన్ అమ్రూ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003). వీరు బదర్ లోనే కాకుండా ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 422, బస్‌బస్ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

బదర్ యుద్ధంనకు మదీనా నుండి వెళ్ళు విషయంను ప్రస్తావించుచూ సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ ఇలా వ్రాసిరి. " మదీనా నుండి బయలు దేరుటకు ముందు హుజూర్ (స) మదీనాకు నాయకునిగా అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్‌ను నియమించిరి. కాని హుజూర్ (స) మదీనా నుండి 36 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి రవ్‌హా ప్రాంతానికి చేరుకున్న తరువాత అబ్దుల్లాహ్ అంధుడు కావున ఖురైష్‌ల దాడుల నుండి మదీనా వారికి కాపాడుటకు ఒక ధైర్యశాలి మదీనాలో ఉండడం శ్రేయస్కరమని భావించి హుజూర్ (స) అబూలుబాబ బిన్ మున్జిర్‌ను అమిర్‌గా నియమించి, మదీనాకు తిరిగి పంపిరి. ఆపై అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మేమక్తూమ్ కేవలం ఇమాముస్సలాత్ బాధ్యతలను చేపట్టుదురని, అబూ లుబాబ నిర్వాహాన బాధ్యతలను చేపట్టుదురని ఆదేశించిరి." వీరు ఇలా వ్రాసిరి. "ఆ తరువాత మదీనాకు ముందు ఉన్నటువంటి తెగల అనగా ఖబా తెగల వారి సమాచారంను సేకరించుటకు ఆసిమ్ బిన్ అద్దిని మరొక నాయకునిగా నియమించిరి. ఈ ప్రాంతం నుండే హుజూర్ (స) బసీస్ అనగా బస్‌బస్‌ను మరియు అద్ది పేరు గల మరొక అనుచరున్ని శత్రువుల కదలికలను తెలుసుకొని వచ్చుటకు బదర్ వైపు పంపినారు. అతి త్వరగా సమాచారంను అందించాలని వారిని ఆదేశించిరి. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 354).

రెండు వారాలకు ముందు హజ్రత్ అద్ది బిన్ అబి జఘ్బా ప్రస్తావనలో ఈ విషయమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. పంపించిన వారిలో హజ్రత్ బస్‌బస మరియు హజ్రత్ అద్ది బిన్ అబి జఘ్బా ఇరువురు గలరు. బదర్ ప్రాంతమునకు సమాచారం సేకరించుటకు వీరు చేరుకోగానే హజ్రత్ బస్‌బస మరియు హజ్రత్ అద్ది ఇరువురు తమ ఒంటెలను ఒక బావికి సమీపంలో ఉన్న మట్టి దిబ్బపై కూర్చోబెట్టి తమ నీటి సంచులను తీసి ఆ బావి వద్దకు చేరుకొని వాటిని నింపుకొని అక్కడే సేద కూడ తీరారు. ఆ సమయంలోనే వారు ఏదో ఒక వర్గము వారు అక్కడికి సమీపంలోనే బస చేసినట్లు కొందరు మహిళలు సంభాషించు చుండగా విన్నారు. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 617, బస్‌బస్ వ అద్ది యస్తజ్‌తానుల్ అఖ్బార్ ప్రచురణ తరాసుల్ ఇస్లామ్ మిసర్ 1955).

అక్కడ ఒక వ్యక్తి కూడ నిలబడి యుండెను. మొత్తానికి వీరు ఇరువురు తిరిగి వచ్చి మహిళలు సంభాషించుకున్న విషయాలను ఆం

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వినిపించిరి. అక్కడ నిబడి యున్న వ్యక్తి పేరు మజ్దీ. (దీని వివరణ గతంలో ప్రస్తావించడం జరిగింది.) చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు. మరుసటి రోజు ఉదయం అబుసుఫ్యాన్ అక్కడికి చేరుకొని అప్పటికే ఆ సైన్యం కూడ అక్కడికి చేరుకుంది. మజ్దీతో ఓ మజ్దీ! ఏ వ్యక్తినైన ఇక్కడ గూడచారి కొరకు రావడను నీవు చూశావా? అని ప్రశ్నించెను. ఒకవేళ నీవు మాకు శత్రువును గూర్చిన సమాచారంను దాచినచో నీతో ఖురైష్‌లలో ఎవరు కూడ సంధి చేసుకొనుటకు ఇష్టపడరు అని కూడ తెలిపెను. అందుకు మజ్దీ ఇలా సమాధానమిచ్చెను. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నాకు తెలిసిన ఏ వ్యక్తిని నేను ఇక్కడ చుట్టు ప్రక్కల చూడలేదు. ఇక్కడి నుండి యస్రబ్ వరకు ఎలాంటి శత్రువు లేదు. ఒకవేళ ఉన్నచో వారు నాకు తెలియకుండా ఉండలేరు. కాని నేను ఇద్దరు బాటసారులను చూశాను. వారు ఇక్కడే నిలబడిరి. హజ్రత్ బస్‌బస్ మరియు హజ్రత్ అద్ది నిలబడిన ప్రదేశం వైపు చూపుతూ సంజ్ఞ చేసెను. వారు తమ ఒంటెలను కూర్చోబెట్టిరి. ఆ తరువాత మంచినీళ్ళు త్రాగి వెళ్ళిపోయిరి. ఆ ఇరువురు అనుచరులు తమ ఒంటెలను కూర్చోబెట్టిన ప్రాంతానికి అబూసుఫ్యాన్ చేరుకొని ఆ రెండు ఒంటెల పేడను కదిలించి క్షుణ్ణముగా పరిశీలించెను. అనుమానం వచ్చినందున గూడాచారియా? కాదా? తెలుసుకొనుటకు అలా చేసెను. అతడు వాటి పేడను కదిలించి చూడగా వాటిలో ఖర్జూరపు గింజలు కనిపించెను. అబుసుఫ్యాన్ ఇట్లెనెను. దేవుని ప్రమాణం! యస్రబ్ ప్రజల ఒంటెలు ఖర్జూరాలనే తింటాయి. వీరు అక్కడి నుండే వచ్చారు. వీరు ఇరువురు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు, గుడాచారులు. అనగా ఇక్కడికి వచ్చిన వారు మదీనా నుండి వచ్చారు, గుడాచారి కొరకు వచ్చారు. వారు ఇక్కడికి ఎందుకు వచ్చారో నాకు వారి ఒంటెల పేడ ద్వారా తెలిసిపోయింది. వీరు చాలా సమీపంలోనే ఉన్నారని నేను భావిస్తున్నాను. ఆ తరువాత అతడు తొందరగా తన సైన్యంవైపునకు వెళ్ళిపోయెను. (కితాబుల్ మఘాజి, లిల్ వాఖ్ది. పుట 40,41)

ఆ అరబ్‌లకు ఆ కాలంలో కూడ గూడాచారి విధానంలో చాలా నేర్పు ఉండేది. ఇది కూడ గూడాచారి విధానమే. బదర్ యుద్ధ విషయమును గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌కు సమీపంనకు చేరుకొనుచుండగా ఏదో ఒక ఆలోచనతో హజ్రత్ అబూబకర్ (రజి)ను తమ వెనుక కూర్చోబెట్టుకొని ఇస్లామి సైన్యం నుండి కొంచం దూరం ముందుకు వెళ్ళిరి. ఆ సమయంలో వారికి ఒక వృద్ధుడు కనిపించెను. అతనితో మాట్లాడుచున్నప్పుడు ఖురైష్‌ల సైన్యం బదర్‌కు సమీపంలోనే ఉన్నట్లుగా వారు తెలుసుకున్నారు. హుజూర్ (స) ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే తిరిగి సైన్యం వద్దకు వచ్చిరి. హజ్రత్‌అలి, జుబైర్ బిన్ అల్‌అవామ్‌ను, మరియు సఅద్‌బిన్ వఖాస్‌ను పరిస్థితులను గూర్చి తెలుసుకొనుటకు పంపించినారు. మరో కథనము ప్రకారం పంపించిన వారిలో హజ్రత్ బస్‌బస్ కూడ ఉన్నారు. ముందుగా వీరు బృందంను గూర్చిన సమాచారాన్ని తెలుసుకొనుటకు వెళ్ళిరి. ఆ తరువాత వారికి సైన్యం వస్తుందని తెలిసిన తరువాత వారు సైన్యం ఎంత పెద్దది, వారి వద్ద ఉన్న ఆయుధాలు, సామాగ్రిని గూర్చి తెలుసుకొనుటకు వెళ్ళిరి. వారిలో వీరు కూడ గలరు. వీరు బదర్ లోయ సమీపంలోకి చేరుకోగానే మక్కా ప్రజలు కొందరు నీటిని నింపుకోవడను చూశారు. ఆ అనుచరులు వారిపై దాడిచేసి వారిలో నుండి ఒక హబ్షి బానిసను పట్టుకున్నారు. అతనిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చారు. అతనిని వారు తీసుకొచ్చిన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ సల్పుచుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ సల్పుచున్నారని చూసి వారు స్వయముగా ఆ బానిసను అబుసుఫ్యాన్ సైన్యం ఎక్కడుంది అని ప్రశ్నించడం మొదలు పెట్టిరి. ఆ బానిస సైన్యంతో వచ్చినందున అతనికి అబుసుఫ్యాన్ బృందం ఎక్కడ ఉందో తెలియదు. అతనికి ఆ బృందం గురించి ఏమి తెలియదు. కావున అతడు నాకు ఏమి తెలియదని, కాని అబుల్ హకమ్ అనగా అబూ జహల్, ఉత్బా ,షైబా, ఉమయ్య మొ॥వారు ఆ లోయకు రెండవ వైపు గుడారాలు వేసుకొని యున్నారని సమధానమిచ్చెను. అనుచరులకు కేవలం వ్యాపార బృందంను గూర్చి సమాచారం ఉన్నందున ఆ బానిస వాస్తవంను దాచుచున్నాడని భావించి కొందరు అతనిని కొట్టడం, తన్నడం వంటివి చేయడం ప్రారంభించిరి. అతనిని కొట్టుచున్నప్పుడు భయంతో సరే నేను మీకు వాస్తవంను చెబుతాను అని అనేవాడు, ఆ తరువాత వదిలి వేయగా మొదట ఇచ్చిన సమాధనమునే ఇచ్చేవాడు. నాకు అబూసుఫ్యాన్ మరియు అతని వ్యాపార బృందంను గూర్చి ఏమి తెలియదు. కాని అబూజహల్ ఒక సైన్యంతో వస్తున్నాడు. సమీపంలోనే ఉన్నాడని సమాధానమిచ్చేవాడు. ఆ బానిస సమాధానమును వినగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌ను త్వరగా ముగించిఆ బానిసను కొట్టకుండా అడ్డుకున్నారు. పైగా ఇతడునిజాన్ని చెప్పుచున్నప్పుడు మీరతనిని కొట్టుచున్నారు, అతడు అబద్ధం చెప్పుచున్నడు మీరతనిని విడిచి పెట్టుచున్నారని వారికి తెలిపెను. ఆ తరువాత వారు స్వయముగా ఎంతో సున్నితముగా సైన్యం ఎక్కడ ఉన్నది అని అతనిని ప్రశ్నించిరి. ఈ సమయంలో ఆ ఎదురుగా ఉన్న మట్టి దిబ్బ వెనుక గలదని సమాధానమిచ్చెను. చాలా మంది ఉన్నారు, కాని వారి సంఖ్య మాత్రం నాకు తెలియదు. హుజూర్ (స) మరల ఆ బానిసతో వారు భోజనం చేయడం కోసం ప్రతి రోజు ఎన్ని ఒంటెలను వారు కోస్తున్నారు?. అతడు 10 ఒంటెలు అని సమాధానమిచ్చెను. యుద్ధ సామాగ్రి కాకుండా తినుబండారాలు కూడ వారు అంతే స్థాయిలో తెచ్చుకున్నారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశించి ఇలా తెల్పిరి. 10 ఒంటెలు అనగా వారు సుమారుగా వేయ్యి మంది గలరు. వాస్తవానికి వారు 1000 మందియే.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 355-356,)

మరో ప్రస్తావన హజ్రత్ సఅలబ బిన్ ఘనమహ్ గారిది. వీరి తల్లి పేరు జుహైరహ్ బిన్తే ఖైస్. వీరు అన్సారులోని బనూ సల్మా తెగకు చెందనవారు. అఖ్బా సానియాలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేసిన 70 మంది అనుచరులలో వీరు పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్ , ఖందఖ్ యుద్ధాలలో పాల్గొనిరి.

మరో ప్రస్తావన హజ్రత్ జాబిర్ బిన్ ఖాలిద్ గారిది. వీరు అన్సార్‌లోని బనూ దీనార్ తెగకు చెందినవారు. హజ్రత్ జాబిర్ బిన్ ఖాలిద్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

మరో ప్రస్తావన హజ్రత్ హారిస్ బిన్ నూమాన్ బిన్ ఉమయ్య

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

అన్సారి గారిది. వీరు అన్సారులోని ఔస్ తెగకు చెందినవారు. వీరు బదర్, ఉహద్, యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కలసి పాల్గొనిరి.

మరో అనుచరులు హజ్రత్ హారిస్ బిన్ అనస్ అన్సారి గలరు. వీరి తల్లి పేరు హజ్రత్ ఉమ్మే షరీక్, తండ్రి పేరు అనస్ బిన్ రఫి. వీరు ఔస్ తెగలోని బనూ అబ్దె అష్హల్ శాఖకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధంలో వీరు అమరులైనారు.

మరో అనుచరులు హజ్రత్ హారిస్ బిన్ జైద్ అన్సారి కూడ ఉండిరి. హజ్రత్ హారిస్ ఖజ్రజ్‌తెగకు చెందిన బనూ జైద్ బిన్ హారిస్ శాఖకు చెందినవారు. వీరు తమ సోదరుడు హజ్రత్ అబ్దుల్లాహ్‌తో కలసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరికి అజాన్ విధానం స్వప్నంలో చూపబడెను.

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ హారిస్ బిన్ అస్సమ గారిది. వీరు అన్సారుకు చెందిన బనూ నజ్జార్ శాఖకు చెందినవారు. బ ఇరే మవూన రోజున వీరు అమరులైనారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంహారిస్ మరియు హజ్రత్ సుహైబ్ బిన్ సనాన్ మధ్య సోదరభావంను నెలకొల్పిరి. హజ్రత్ హారిస్ బదర్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బయలుదేరిరి అర్రుహ్ ప్రాంతానికి చేరుకోగానే వారి ఆరోగ్యం సహకరించలేదు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మదీనాకు తిరిగి పంపించిరి. కాని వారి ఉద్దేశము, ఉత్సాహమును చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని బదర్‌లో పాల్గొన్న అనుచరులలో చేర్చిరి. వారు ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఆ రోజు అనుచరులు అటు ఇటు వ్యాపించినను హజ్రత్ హారిస్ బిన్ సాబిత్ నిలకడగా యుండిరి.

(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 615, హారిస్ బిన్ అస్సమత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

హజ్రత్ హారిస్ బ ఇరే మవూన సంఘటనలో పాల్గొనిరి. ఈ సంఘటన జరిగినప్పుడు అనగా అనుచరులు అమరులైనప్పుడు హజ్రత్ హారిస్, అమర్ బిన్ ఉమయ్య ఒంటెలను మేపుటకు దూరంగా వెళ్ళియుండిరి. వారు తిరిగి వచ్చినప్పుడు అక్కడ పక్షులు వాలుచుండడంను వారు చూసిరి. కావున తమఅనుచరులు అమరులైనారని అర్థము చేసుకొనిరి. హజ్రత్ అమర్‌తో ఈ విషయంలో మీ అభిప్రాయము ఏమిటని హజ్రత్ హారిస్ అడుగగా, నా దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని జరిగిన సంఘటనను గూర్చి తెలుపుదామని సలహా ఇచ్చిరి. కాని చివరికి వారు మున్జిర్‌ను హతమార్చిన ప్రదేశంను నేను వాడనని తెలిపి ముందుకు వెళ్ళి యుద్ధం చేయుచూ వారు అమరులైనారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 615, హారిస్ బిన్ అస్సమత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) (సీరత్ అబ్నే హష్షామ్ పుట 439, బ ఇరే మవూన ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీబకర్ ఇట్లనిరి. శత్రువులు నరాటకంగా విసిరిన బర్ఛీల వలన హారిస్ అమరులైనారు. అవి వారి శరీరములో దిగినందున వారు అమరులైనారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 615, హారిస్ బిన్ అస్సమత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

అల్లాహ్ తాలా ఈ బద్రి అనుచరులు స్థాయిని అంతస్థులను పెంచుగాకా! (ఆమీన్).

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంబియా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగిరీ మరియు దక్షిణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తీన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. "

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విధ్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యువకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి. యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములము చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

### అనుచరుల జీవిత చరిత్ర సంక్షిప్త రూపంలో

(గత సంచికత తరువాయి భాగం)

హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు హయాంలో వారిని బహ్‌రైన్‌నకు గవర్నవర్‌గా నియమించబడెను. ఇంకా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు ఖిలాఫత్ హయాంలో కూడ వారు అనేక యుద్ధములలో పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుపై తిరుగుబాటుదారులు దాడి చేసినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హును రక్షించుటకు వచ్చిన అనుచరులలో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు కూడ యుండిరి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 345)

దాదాపు 78 సం॥ల వయసులో బనూ ఉమయ్యా కాలములో హిజ్రి 58వ సం॥లో వారు మృతి చెందిరి.

(2)

ఇప్పుడిక నేను నా అంశములోని రెండవ విషయము అనగా సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు జీవిత చరిత్ర సంఘటనలను ప్రస్తావింతును. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ అనుచరులలో చేర్చిన అదృష్టవంతులలో హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు కూడ గలరు. హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు వలె వీరికి కూడ అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము లభించినది. వారు క్రీ.శ. 1872లో జలంధర్ జిల్లాలోని జాడ్లాలో వారు జన్మించిరి. క్రీ.శ. 1957లో 90 సం॥ల వయసులో వారు సికింద్రాబాద్‌లో పరమపదించిరి. ఇదే విధముగా 19 సం॥లు తమ ప్రియమైన సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సహవాసములో వారితో లబ్ధి పొంది, వారి అనుసరణలో అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరణము తరువాత 48 సం॥లు అహ్మదియ్య ఖిలాఫత్ నీడన గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి.

ఖాదియాన్ నుండి సంస్థ తరపున ఒక పత్రిక వెలువడవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరేవారు. అందుకు క్రీ.శ. అక్టోబర్ 1897లో ఖాదియాన్ నుండి అనేక ఇబ్బందులు ఎదురైనను చరిత్రాత్మక పత్రిక "అల్‌హకమ్" ను జారీ చేసిరి. దీనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక హస్తమని తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వెంట వేంబ్లే కాన్ఫరెన్స్‌లో పాల్గొనుటకు యూరప్‌లో పర్యటించే సత్కారము కూడ లభించినది. కనుక మస్జిద్ ఫజల్ లండన్ శంకుస్థాపన సందర్భమున కూడ వారక్కడ యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కుటుంబము ప్రత్యేకంగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. తో వారికి అమితమైన అభిమానము యుండెను. వారి కుమారుడు క్రీ.శే. షేఖ్ మహ్‌మూద్ అహ్మద్ ఇర్ఫాని గారి కథనము ప్రకారము వారు పదే పదే మరణ వాంగ్మూలము రూపంలో తమ సంతానమునకు ఇట్లు ఉపదేశించిరి. విభేదముల సమయమున మీరు హుజూర్ కుటుంబమును అనుసరించుము. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారితో సాన్నిహిత్య వాగ్దానము చేసెను. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. اِنِّیْ مَعَکَ یَا مَسْرُوْرُ

పత్రికా రంగముతో పాటు ఖుర్‌ఆన్ విశ్లేషణ, రచనలో కూడ హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజి. గారికి అమితాసక్తి యుండెను. వారు మొదటి నుండే అల్‌హకమ్ పత్రికలో హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి. ఖుర్‌ఆన్ విశ్లేషణ, సూచనలను తమ పత్రికలో వరుసగా ప్రచురించేవారు. రచనలతో పాటు దేశ వార్తల శీర్షికలో వారు వివిధ లిఖిత పూర్వక చర్చలను కొనసాగించేవారు. ఒక సారి నూర్ ఆఫ్షాం క్రైస్తవ పత్రిక ఒక లిఖిత పూర్వక చర్చను ప్రారంభించెను. తుదకు దానిని పాద్రి న్యూటన్ మూసివేసెను. ఇదే విధముగా కొందరు ఆర్యులతో కూడ వారు చర్చించిరి. వీరిలో లాల లభ్భురామ్ నయ్యర్, లాల ముర్లిధర్ ఆఫ్ లుధ్యానా యుండిరి.

వ్యతిరేకుల సమాధానము కొరకు ఖాదియాన్ నుండి ఒక పత్రికను ముద్రించాలని ఆరంభము నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆలోచించేవారు. కాని ఖాదియాన్ నుండి పత్రిక వెలువడుటకు ఆర్థిక ఇబ్బందులు యుండెను. ఖాదియాన్ నుండి ఒక పత్రిక వెలువడాలని ఒక విన్నపమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారు పంపిరి. ఇందుకు బదులుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వహస్తముతో వారికిట్లు వ్రాసిరి.

"పత్రిక అవసరమే. కాని మాకు ఈ విషయములో ఎలాంటి అనుభవము లేదు. కాని మన జమాఅత్ బీదల జమాఅత్. ఆర్థిక భారమును మోయలేదు. మీరు మీ అనుభవముతో జారీ చేయగలిగినచో జారీ చేయగలరు."

హజ్రత్ ఇర్ఫాని రజి. ఇట్లు వ్రాసిరి.

"క్రీ.శ. 1897 డిసంబర్‌లో ఖాదియాన్ వార్షిక సభ వచ్చినప్పుడు ఇక్కడ ఒక ధార్మిక పాఠశాల జారీ చేయాలని ప్రతిపాదన వచ్చెను. ఇందుకు సేవ ఎవరు చేస్తారను ప్రశ్నకు బదులుగా నేను సేవ చేయుటకు సిద్ధమని తెలపినాను. ఈ విధముగా అల్లాహ్ తఆలా నన్ను అభిమాన ప్రాంతమునకు చేర్చెను".

హజ్రత్ ఇర్ఫాని గారు వేగంగా వ్రాయుటలో నైపుణ్యము కలగియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహవాస శుభముతో ఇందులో మరింత నిష్ణాతులైరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఉపదేశములను అనుక్షణం వ్రాయుటయే వారి ప్రియమైన కార్యముగా మారెను. హుజూర్ మస్జిద్‌లో విజ్ఞాన సమావేశములో ఉపదేశించుచున్నను లేదా ఏదేని ఉపన్యాసము చేయుచున్నను లేదా విహారములో అనుచరులకు, ప్రచారము పొందుచున్న సభ్యులకు ప్రచారము చేయుచున్నను లేదా ప్రయాణములో ఏ విషయము చెప్పినను హుజూర్ అలైహిస్సలాం వాక్యములను యధావిధిగా వ్రాసి అల్‌హకమ్ పత్రికలో ప్రచురించి ప్రజల దాహము తీర్చుటకు ప్రయత్నించేవారు. హుజూర్ అలైహిస్సలాంనకు అందిన సువార్తవాణుల పవిత్ర పదములను కూడ వెంట వెంటనే ప్రపంచానికి అందించేవారు.


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 14 MAR 2019 Issue No. 11

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

నేటికి వంద, 125 సం॥ల క్రితం యున్న ఇబ్బందికర పరిస్థితులను మన మిప్పుడు అంచనా వేయలేము. ఎంతటి క్లిష్టమైన పరిస్థితులలో ఖాదియాన్ వంటి చిన్న నగరములో తగిన సౌకర్యములు లేకున్నను ఎంతో కష్టపడి వర్తమాన ఇమామ్ ఉపదేశములను అందించేవారు. (11వ పేజిలో)

(12వ పేజీ తరువాత)

ఇదే కారణమున అల్‌హకమ్, అల్‌బదర్ పత్రికలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన రెండు హస్తములుగా పేర్కొనిరి.

(జిక్రె హబీబ్ పుట 193, తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 236)

క్రీ.శ. 1934లో అల్‌హకమ్ పునఃప్రారంభము సందర్భమున ఒక ప్రత్యేక సందేశమిచ్చుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు వ్రాసిరి.

“సంస్థ మొట్ట మొదటి పత్రిక అల్ హకమ్. దీనికి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చివరి రోజులలో బదర్‌కు సేవ చేయు అవకాశము లభించినదో అది కోట్లు ఖర్చు పెట్టినను మరో పత్రికకు లభించదు”.

(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 643)

**రచనలు:-**

రచనను వారు జీవితాంతం కొనసాగించిరి. ఇది 60 సం॥ల సుదీర్ఘ కాలము వరకు కొనసాగినది. ఈ కాలములో వారు సుమారు 50 కంటే అధిక పుస్తకములను రచించిరి. వీటిలో హయాతె అహ్మద్ ఆరు సంపుటములలో గలదు. ఇదే విధముగా సీరత్ హజ్రత్ అమ్మాజాన్ రజి. అస్మావుల్ ఖుర్ఆన్ ఫిల్ ఖుర్ఆన్, ఖుర్ఆనీ దుఆఓం కె అస్రార్, అమ్సాలుల్ ఖుర్ఆన్, హయాత్ మీర్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అన్‌హు, రహ్మతుల్లిల్ ఆలమీన్ ఫీ కితాబిమ్ముబీన్ ప్రఖ్యాతి గాంచిన పుస్తకములు.

వారు తమ జీవితములోని చివరి రోజులను సికింద్రాబాద్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ అలాహ్‌దీన్ గారితో అలాహ్‌దీన్ బిల్డింగ్‌లో గడిపినారు. అక్కడ వారు తమ స్వంత పనులతో పాటు రచన, జామఅత్ సేవలు, దర్సుల్ ఖుర్ఆన్‌ను జీవితమంతా కొనసాగించినారు. గౌ॥ మౌలానా హకీమ్ ముహమ్మద్దీన్ గారొకసారి నాకిట్లు తెలిపిరి. హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు హైద్రాబదాద్‌లోని జూబ్లి హాల్లో ప్రతి రోజు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ దర్స్ బోధించేవారు. ఒక రోజు నేను చూడగా దర్స్‌లో క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ తప్ప మరెవ్వరు లేకుండిరి. మీరు ఒక్క వ్యక్తి కొరకే దర్స్ బోధించుచున్నారని మౌల్వీ గారడగగా నేను దర్స్ కూడ కేవలం ఈ నవయువకుని కొరకే బోధించుచున్నాని హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు ఎంత మేరకు వ్యక్తిత్వమును గుర్తించే వారో, ఎవరు ఎంత వరకు లబ్ది పొందుతారో దైవ కాంతితో తెలుసుకునేవారో గమనించండి. ఇదే క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ గారు తరువాత సంస్థకు గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి. సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య వంటి మహా గొప్ప పదవిని అధిష్టించి అల్లాహ్ ఆస్థానములో చేరిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించి, మహానులతో పాటు తన సన్నిహితమును ప్రసాదించుగాక!

జీవితమంతా జమాఅత్ సేవలు చేసిన తరువాత హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు 90 సం॥ల వయసులో 5 నవంబర్ 1957 తేదీన సికింద్రాబాద్‌లో మృతి చెంది, బహిష్తి మఖ్బరహ్ ఖాదియాన్‌లో సమాధి చేయబడిరి.

గౌ॥ శ్రోతలారా! నా ఉపన్యాసము చివరలో హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు మరణ వాంగ్మూలము నుండి ఒక పంక్తిని నేను ప్రవేశపెట్టుచున్నాను. ఇందులో అహ్మదియ్య ఖిలాఫత్ రక్షణ కొరకు అన్ని రకాల త్యాగములు సమర్పించాలని వారు తమ సంతానమునకు ఉపదేశము చేసిరి. వారిట్లు ఉపదేశించిరి.

“నేను నేడొక రహస్యమును చెప్పక యుండలేను. నా సంతానము దగ్గర ఉత్తరములు యున్నవి. వారికి తెలుసు. నేను ఎల్లప్పుడు వారికిట్లు ఆదేశించుంటిని. ఈ కిలాఫత్ చాలా గొప్ప ఖిలాఫత్. దీనికి తప్పక తీవ్రమైన వ్యతిరేకత ఎదురగును. ఖిలాఫత్‌తో ముడిపడి యుంటూ దానిని రక్షించుటయే మీ జీవితములోని ఏకైక కర్తవ్యము. మీరు తమను తాము అంతము చేసుకొని దానిని రక్షించినా సర్వము మీదే అగును. మీ ప్రపంచములో ఖిలాఫత్ ఒక్కటే నిధి. అల్లాహ్ కృపానుసారము నేను జీవితమంతా ఖిలాఫత్ సేవకునిగా యున్నాను. ఖిలాఫతే అల్లాహ్ తఆలా మహిమల దర్పణమను వాస్తవమును నేను వివేకముతో గ్రహించినాను. అల్లాహ్ తఆలా అవతరణ దర్పణమైన వీరుడు మహ్‌మూద్ రూపంలో అవతరించెను. ఇప్పటి వరకు వారిని ఒక సాధారణ మానవునిగా భావించువారు తప్పిదములో యున్నారు. ముస్లిహ్ మౌవూద్‌నకు గల శుభవార్తలన్ని వారి ఉనికిలో పూర్తి అయినవి. ఈ గొప్ప సంస్థ అభివృద్ధి చెందును. అల్లాహ్ తఆలా వాగ్దానములు పూర్తి అగును. ఈ ఖిలాఫత్ నుండి దూరమున్న వ్యక్తి దురదృష్టవంతుడు. ఖిలాఫత్ త్రాడును గట్టిగా పట్టుకొనుటయే సకల అనుగ్రహములు, సర్వ శుభములకు కారణము. పరిచయస్తులకు, నా చిరంజీవులకు, పిల్లలకు నేను తెలుపనదేమనగా ఇది గొప్ప ఖిలాఫత్. దీనితో పాటు పెద్ద పెద్ద కష్టములు కూడ తప్పవు. దీని శుభములు, ఫలములను ఏ కన్ను చూడలేదు, ఏ చెవి వినలేదు, ఏ హృదయము ఊహించలేదు. అందుకే ఈ విలువైన నిధి కొరకు తమ సకల శక్తులను, ధైర్యములను, ప్రియమైన వస్తువులను త్యాగము చేయుము. మీరు మీ పెద్దలు, మిత్రులు, బంధువులు, సంతానము నుండి దూరమైనను, ధనమును విడిచిపెట్టినను, సర్వమును విడిచి దీనితో ముడిపడియున్నా, దీని రక్షణలో ఏ ప్రమాదమును లెక్క చేయనిచో కూడ మీరు సర్వమును పొందినట్లే. నేను నా కర్తవ్యమును పూర్తి చేసినాను. నేను అల్లాహ్ తఆలా దయానుసారము ఈ నిర్ణయముతో ఏకీభవించు చున్నాను”.

(అల్ ఫజల్ 8 జూలై 1973 పుట 1)

గౌ॥ శ్రోతలారా! మొదటి కాలము, చివరి కాలమునకు చెందిన మహా గొప్ప అనుచరులు వీరు. వీరిలోని ప్రతి ఒక్కరు మనకు ఆదర్శమే. ప్రపంచ నాయకులు హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము నా అనుచరులు నక్షత్రముల వలె యున్నారు. ఎవరిని మీరు అనుసరించినా సన్మార్గము పొందగలరను ప్రకారము వీరుండిరి. ఈ ఆకాశ నక్షత్రముల అడుగుజాడలలో నడిచే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఆమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz